# మీరే చెప్పండి

## శ్రీరంగం ఎస్సెస్

ప్రభాకర్ పెంషన్ ఆఫీస్‌లో కొత్తగా అపాయింటు అయిన క్లర్క్. ఇది అతని మొదటి ఉద్యోగం. చూడడానికి షోకిల్లారాయుడులా కనిపిస్తాడు. అతన్ని చూసినవాళ్ళకెవరికైనా ఇతను రెండుచేతులతో సంపాయిస్తున్నాడు అన్న అభిప్రాయం కలుగుతుంది

పెంషన్ ఆఫీస్ ఒక హోంఫర్ ఏజ్‌డ్‌లా కనిపించేది అతనికి. ఇక్కడ అతనికి కనిపించేవాళ్ళంతా ముసలివాళ్ళే. క్రరసాయంతోనో, తోడులేకుండానో ఎవరూ వచ్చేవారుకాదు.

తడబడే అడుగులతో, చత్వారపుజోడుతో, వొణికే చేతులతో అతని చేతుల మీదనించి పెంషన్ పుచ్చుకునేవాళ్ళు.

దీనికి విరుద్ధంగా మూడు నెలలనించి ఒక కేసు జరుగుతూంది.

జులపాల జుత్తుతో, సఫారీ డ్రెస్‌తో, నోట్లో కారాకిళ్ళీ నములుతూ ఒక మధ్య వయస్కుడు ఏం అయినా ఉంటే ఈ కుర్చీలో ఉండగానే నాలుగు డబ్బులు రాబట్టుకో''— అన్నారు.

అతను వచ్చేరోజు ఈరోజు.

అతని గురించే ఎదురు చూడసాగేడు ప్రభాకర్

ప్రతీ నెలలాగానే ఈసారీ అతను వచ్చేడు.

డాక్టర్ల సర్టిఫికెట్, మిగతా పేపర్లు, అన్నీ ప్రభాకర్ ముందు ఉంచేడు.

''ప్రతీ నెలా నువ్వే వస్తావ్. ఈ పెంషన్ అతను...?''— అన్నాడు ప్రభాకర్.

''అతను ఊళ్ళోలేడు. అందుకే అతని బదులు నేను''— అన్నాడు బుగ్గన ఎత్తుగా ఉన్న కిళ్ళీని నోటిలో ఇటూ అటూ మారుస్తూ.

''అతను నీకుఏం అవుతాడు?''

''మా నాన్న''.

''ఎప్పుడు ఇక్కడికి వస్తాడు''.

''ఇంకో రెండుమూడునెలల్లో''.,

ప్రభాకర్ ఆ సమాధి దగ్గరికి వెళ్ళేడు. ఎవరూ పట్టించుకోని సమాధిలా— సమాధి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగేయి. సున్నం పోయి సమాధిలోంచి ఇటుకలు కనిపిస్తున్నాయి. దాని ప్రక్కనే ఉన్న చిన్న ...

వస్తున్నాడు నెలనెలా.

మానాన్నది అంటూ డాక్టర్ సర్టిఫికెట్ చూపించి డబ్బు తీసుకువెళ్ళేవాడు.

ప్రతీసారి డబ్బుచెల్లిస్తూన్నప్పుడల్లా ఈ డబ్బు ఎవరికి చెందాలో వాళ్ళకు చెందటంలేదు అనిపించేది ప్రభాకర్‌కి;

ఆ ఫీలింగు నెలనెలా అధికం అవుతూంది తప్పితే తగ్గటంలేదు. తనతోటి క్లర్క్‌లను అడిగేడు ఈ కేస్ గురించి.

''మనకెందుకు చెప్పు. అన్ని పేపర్లు సరిగ్గా ఉంటే పేమెంట్ చేసేయ్''— అన్నాడు.

''పేపర్లు అన్నీ సరిగ్గానే ఉన్నాయి మనిషి తప్ప''.

''అవన్నీ నీవు చూడకు. నీకు లాభం అయ్యేది

అతను మాట్లాడే విధం చూస్తే ప్రభాకర్‌కి నమ్మబుద్ధికాలేదు.

అతను డబ్బు తీసుకుని వెళ్ళగానే ఆ ఎడ్రస్ నోట్ చేసుకున్నాడు.

ఆఫీసు మూసేయగానే ఆ ఎడ్రస్ వెతుక్కుంటూ బయలుదేరేడు.

అందులో ఉన్న ప్రదేశం ఊరికి దూరంగా ఉంది.

అక్కడ పది పదిహేను ఇళ్ళకంటే ఎక్కువలేవు

పెన్షన్ పేపర్లు అన్నీ నరసింహం పెరు మీద ఉన్నాయి.

ప్రభాకర్ తను పేపరుమీద రాసుకున్న ఇంటినెంబరు వెతికేడు.

ఆ ఇల్లు గల నెంబర్ దొరికింది.

మూసి ఉన్న తలుపు తట్టేడు.

తలుపు తెరచుకుంది.

గుమ్మంలో ఒక పదేళ్ళ పాప ''ఎవరు కావాలండీ'' అంది.

''నరసింహం''— అన్నాడు.

''ఆయన లేరు''— ''నీకు ఏం అవుతారు?''

''మా తాత''.

''ఎక్కడికి పోయేరు?''

''చచ్చిపోయేరు''.

''ఎన్నాళ్ళయింది?''

''రెండేళ్ళయింది''— ''మరి మీ నానమ్మ?''

''ఆమె పోయి పదేళ్ళు అయింది.''

నెలనెలా ఆఫీసుకు వచ్చి పెంషన్ తీసుకునే వ్యక్తిని వర్ణించి

''నీకు తెలుసా?'' అని అడిగేడు.

తెలియదు అన్నట్టు తలూపింది.

ఎవరో నెలనెలా నరసింహం పేరు మీద దొంగ సర్టిఫికెట్లు పెడుతూ అతని పెంషన్ తీసుకుంటున్నారు. నరసింహం భార్య ఎపుడో పోవడం వించి నరసింహం పోగానే అతని పెంషన్ గురించి ఇంటివాళ్ళు ఎవరూ పట్టించుకోలేదు. వొదిలేసేరు.

దాన్ని ఈ సఫారీ డ్రస్ అతను వాడుకుంటున్నాడు.

నరసింహాన్ని సమాధి చేసిన స్థలం గురించి అడిగేడు ఆ అమ్మాయి చెప్పింది.

ప్రభాకర్ ఆ సమాధి దగ్గరికి వెళ్ళేడు. ఎవరూ పట్టించుకోని సమాధిలా— సమాధి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగేయి. సున్నం పోయి సమాధిలోంచి ఇటుకలు కనిపిస్తున్నాయి. దాని ప్రక్కనే ఉన్న చిన్న రాతిపలక మీద నరసింహం పేరు— పుట్టిన తేదీ చనిపోయిన తేదీ ఉంది.

ప్రభాకర్ వెనక్కి వెళ్ళిపోయేడు.

మరో నెల గడిచింది.

అదే తారీకు. అదే టైము. సఫారీ డ్రస్ అతను వచ్చేడు కాగితాలతో. ప్రభాకర్ వాటిని తీసుకుని ఫైలులో పెట్టి— పెంషన్ డబ్బులు లెక్కబెట్టి అతనికి ఇచ్చేడు.

అతను వాటిని లెక్కబెట్టుకుని ''అయిదు వందలకి నాలుగు వందల యాభై ఉన్నాయేంటి?'' — అన్నాడు.

''ఆ యాభై నాకు కావాలి''.

''అయిదోపదో తీసుకోగాని ఒక్కసారి యాభై అంటే ఎలా?''

''నాకు యాభై అవసరం ఉంటే అయిదో పదో తీసుకుని ఏం చేయమంటావ్?'' అతను వాదించలేదు.

''సరే'' అని డబ్బు జేబులో పెట్టుకుని వెళ్ళిపోయేడు.

రెండో నెలలో డెబ్బయి అయిదు పట్టుకున్నాడు ప్రభాకర్.




''ఈసారి ఇరవై అయిదు ఎక్కువ తీసుకున్నావే

''నా అవసరం అలా ఉంది''.

''వచ్చే నెలలో ఇంకా ఎక్కువ తీసుకుంటావా?

''చెప్పలేను''

''ఇట్లా అయితే ఈ సీటులో ఒక్కసంవత్సరం ఉంటే చాలు''

''అంటే?''

''సంవత్సరంలో లక్షలకి అధికారి అయిపోతావ్''

''నేను బిజీగా ఉన్నాను. ఏమైనా మాట్లాడేది ఉంటే ఆ నరసింహాన్నే వచ్చి మాట్లాడమను నేను మధ్యవర్తులతో మాట్లాడను''.

హూంకరిస్తూ వెళ్ళిపోయేడు.

వెళుతూన్న అతని కళ్ళలో ''నీ పని నేను చూసుకుంటానులే'' అన్న ఛాలెంజ్ ఉంది.

''నువ్వేం చేయలేవులే''— అన్న నిర్లక్ష్యం ప్రభాకర్ వైఖరిలో కనబడింది.

మరో నెల తిరిగింది.

మళ్ళీ ఆ సఫారీ అతను వచ్చేడు.

ఎప్పటిలాగానే ప్రభాకర్ కాగితాలు తీసుకుని సంతకాలు పెట్టించుకుని డబ్బుఇచ్చేడు.

ఈసారి వంద తగ్గింది.

''ఇదేంటి'' అన్నాడు సఫారీ అతను.

''అదంతేలే''— అన్నాడు ప్రభాకర్.

''ఇకనేను ఊరుకోను'' గట్టిగా అన్నాడు అతను.

''నీ ఇష్టం'' అన్నాడు ప్రభాకర్.

పెన్షన్ డబ్బులమీద బ్రతికే ఏ ఆధారంలేని వాళ్ళ చిన్న మొత్తాల్లోంచి పెద్ద మొత్తాలు కాజేస్తావా నిన్ను... నిన్ను...''

''నన్ను నువ్వు ఏం చేయలేవు. నీలాంటివాళ్ళను చాలా మందిని చూసేములే''— అన్నాడు

ప్రభాకర్.

"అతనిలాటి వాళ్ళని చాలా మందిని చూసేవు. కాని నాలాంటి వాళ్ళనో?"— సఫారీ అతని వెనుకనించి ఒకతను ముందుకువచ్చేడు.

స్లాక్, పాంటులో ఉన్నాడావ్యక్తి.

"మీరు" అన్నాడు ప్రభాకర్.

"నేను నీలాంటి వాళ్ళ బాగోగులు చూసుకునే వాడినిలే"

సఫారీ వ్యక్తి పెదాల మీద ఒకదరహాసం.

"అంటే మీరు?" — అన్నాడు ప్రభాకర్ తిరిగి.

స్లాక్ పాంటులో ఉన్న అతన్ని ఇన్ని నెలల్లో ఒక్కసారి కూడా చూడలేదు.

అంటే అతను పెంషనీర్ కాదు.

మరి ఎవరు... అని ఆలోచిస్తూన్న సమయంలో నే— "నా పరిచయం కావాలి అన్నావు కదా. ఈ కార్డు చూడు ఇందులో నా గురించి అన్నీ రాసి ఉన్నాయి".

అది యాంటీ కరప్షన్ బ్యూరో సంస్థది.

వచ్చినతను యాంటీకరప్షన్ బ్యూరో అధికారి.

అది చదివిన ప్రభాకర్ "అయితే?" అన్నాడు.

"నిన్ను ఈ నరహరి వాళ్ళ దగ్గర లంచం తీసుకుంటూన్నందుకు అరెస్టు చేస్తున్నాను"

"వీళ్ళ దగ్గర నేను నా గురించి ఏమీ తీసుకోలేదే"

"తీసుకోలేదూ"— అంటూ ఉగ్రుడయిన అతను ఇంకా అలానే నోట్లని పట్టుకుని ఉన్న సఫారీ వ్యక్తి చేతులనుండి వాటిని తీసుకుని లెక్కబెట్టి— "ఇందులో వంద నీలంచంకింద ఉంచుకున్నావు. అందుకే తక్కువ ఇచ్చేవు".

"ఎవరి డబ్బు వాళ్ళకు వెళుతూంటే దాన్ని లంచం అంటారేమిటి?"— ప్రభాకర్ నెమ్మదిగా ప్రశ్నించేడు.

"వంద రూపాయలు తీసుకుని వాళ్ళకు వెళుతూందని బుకాయిస్తావా? నువ్వో పెద్ద..."

"సారీ సార్ మీరు పూర్వాపరాలు తెలుసుకోకుండా పెద్ద పెద్ద మాటలు ప్రయోగించద్దు".

"అంతా కనపడుతూంటే ఇంకా తెసుసుకోవడం ఏమిటి?"

"ఆ డబ్బు నా గురించి కాదు".

"అయితే అది ఎవరి గురించి తీసుకున్నావు".

"రండి నా వెంబడి" అంటూ సఫారీ అతని చేతిని పట్టుకుని "మీరు ఎలా వొచ్చేరు సార్"— అన్నాడు.

"జీపులో"— అన్నాడు ఆంటీ కరప్షన్ అధికారి.

"పదండి" అంటూ సఫారీ అతన్ని వొదలకుండా వచ్చి జీపులో కూర్చున్నాడు. జీపు కదిలింది.

ప్రభాకర్ ఇచ్చిన డెరెక్షన్‌ల ప్రకారం జీపు నడపబడుతుంది.

"ఎక్కడికి తీసుకువెళుతున్నావ్?"

"చూపిస్తానుగా సార్"— అంటూ ప్రభాకర్ ఊరి అవతల ఉన్న సమాధుల దగ్గర ఆపించేడు జీపుని.

అధికారినీ, నరహరినీ ఒక సమాధివద్దకు తీసుకెళ్ళి "నరహరి ఇక్కడే ఉన్నాడు సార్"— అన్నాడు.

"ఈ శ్మశానంలో నరహరి దాక్కున్నాడా".

"లేదు సార్ ఈ సమాధి కిందకు వెళ్ళిపోయేడు. న్యాయంగా అయితే అతని పెంషన్ డబ్బులు అతని భార్యకు చెందాలి కాని ఆమె చనిపోయి పదేళ్ళు అయింది. ఉన్న ఒక్కగానొక్క కొడుకూ ఆక్సిడెంట్‌లో పోయేడు. ఆ దిగులుతో నరహరి పోయి రెండు సంవత్సరాలయింది. పెన్షన్ రికార్డుల నించి అతని పేరు తొలగించేవారు ఎవరూ లేక అలానే ఉండిపోయింది. ఈ సఫారీ అతను నరహరికి ఎలాంటి బంధువో నాకు తెలియదు. అతను ఎవరేనా ఉండనీండి అది నాకు సంబంధంలేదు.



బర్త్‌డే

"నా పుట్టినరోజుకి పెద్ద కేకు మీద 18 క్యాండిల్స్ పెట్టాను...' ' చెప్తోంది రాధారాణి.

"అదేమిటే? 18 క్యాండిల్సే నా? అంటే... క్యాండిల్. రెండు వైపులా వెలిగించావా? అడిగింది రేవతి ఎగతాళిగా!

—జోకర్ (హైదరాబాద్)

నరహరి డబ్బు నెలకు అయిదొందలు తింటూ— అందులో తృణమో ఫణమో నరహరికి చెందేలా చూడాలి కదా సార్.

మూడు నెలల క్రిందట నేను ఇక్కడికి వచ్చినప్పుడు ఈ సమాధి చుట్టూ పిచ్చిమొక్కలు, రాళ్ళూ ఉన్నాయి. వాటిని తొలగించేందుకు యాభై అయింది. అంటూ జేబులోంచి ఒక కాయితం తీసి ఇదిగో రిసీట్ సార్ అన్నాడు.

పోయిన నెలలో సమాధిని ప్లాస్టర్ చేయించడానికి 75 రూపాయలు అయింది.

దాని రిసీట్ ఇది.

ఈ నెలలో వెల్లవేయించి, దీన్ని అప్పుడప్పుడు శుభ్రపరిచేందుకు ఒక మనిషిని మాట్లాడేను. వాడికి వంద రూపాయలు ఇవ్వాలన్నాడు. ఇదిగో నేను ఇరవై అయిదు రూపాయలు అడ్వాన్స్‌డ్ ఇచ్చిన రిసీట్.

ఇప్పుడు మీరే చెప్పండి— నేను లంచం తీసుకున్నానా? లేదా?

యాంటీ కరప్షన్ అధికారీ— సఫారీ అతనూ— నోటమాటరాక— నిశ్చేష్టులై అలానే నిలబడిపోయేరు

"మీరే చెప్పండి సార్"— అన్నమాటలు వాళ్ళ చెవుల్లో ప్రతిధ్వనిస్తూంటే.



ఎమోషన్

తన అభిమానులే తనకు శ్రీరామరక్ష అంటూ ఎంతో గర్వంగా చెప్పుకుంటుంది రేఖ.

"నా ఫస్ట్ సినిమా సక్సెస్ అయినప్పుడు నాకు లెటర్స్ రాసిన అభిమానులే ఇప్పటికీ రాస్తుంటారు..

అంతేకాదు. జూనియర్ ఆర్టిస్టులు, లైట్‌మెన్‌లు నా దగ్గరికి వచ్చి — "డోన్ట్‌వర్రీ ... వుయ్ ఆర్ విత్ యూ" అంటూ ధయిర్యం చెబుతారు. వీళ్ళందరి అభిమానం నేను ఒక్క రాత్రిలో సంపాదించింది కాదు... కొన్ని ఏళ్ళనాటి శ్రమ ఫలితం ఇది..." అంటూ ఆర్ద్రమోతుంది రేఖ.

— ఆర్డీ.

